# NS1-111

**B.A. DEGREE EXAMINATIOPNS-DECEMBER, 2023**
**FIRST SEMESTER**
**PART-I (B)**
**GENERAL TELUGU**
**PAPER I: PRACHEENA TELUGU KAVITVAM**
**(New Regulations 2020-21)**

**Time : 3 Hours** **Max. Marks : 75**

**1. ఈ క్రింది వాటిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పార్యాలను రాయండి 1x8=8**

a). ఉత్తమమధ్యమాధమనియోగ్యత బుద్ధి నెరింగి వారి న
యుత్తమ మధ్యమాధామ నియోగాములన్ నియమించితే నరేం
ద్రోత్తమ! భృత్యకోటికి సమానముగాఁ దగు జీవితంబు లా
యత్తము సేసి యిత్తె దయ నయ్యయి కాలము దప్పకుండఁగన్.

లేదా

b). ఖురపదఘట్టనన్ ధరణి గ్రుంగ ఫణీంద్రుఁడు నుగ్గునుగ్గు గాఁ
బరువడి నుర్వులం దెరలి పాఱఁ బయోనిధులుం గులాద్రులున్
బొరిఁబొరిఁ దుంగ శృంగహతిఁ బొంద దివంబు నజాండమున్ మహా
శ్వరువృషభంబు నాక్షణమ వచ్చెఁ ద్రిలోకభయంకరాకృతిన్.

**2. ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించండి . 1x3=3**

a). వదలక బుద్ధి .... నింద్రియ నిర్జితాత్ముల‌న్
b). ధరణిపు చక్క ... నీతి కొల్వునన్.

**3. ఈ క్రిందివాటిలో నాల్గింటికి సందర్భ సహితవ్యాఖ్యలు రాయండి 4x3=12**

1. వార్తయందు జగము వర్తిల్లుచున్నది
2. నన్ను బంపు దకు బట్టి తెచ్చెదన్
3. పురుషార్థమునకు హాని పుట్టకయున్నే
4. బలుసాకు తినియైన బ్రతుకగా గలము !
5. రాముడేరీతి లంకకు రాగలండు ?
6. దానవులను గెలువ నరులతరమే జగతిన్!

**4. క్రిందివానిలో నాల్గింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 4X3 =12**

1. రాజు సైనికులతో ఎలా వ్యవహరించాలి?
2. దక్షయజ్ఞం ఆధారంగా నన్నెచోడుని కవితా వైభవాన్ని తెలపండి.

3. ఉద్యోగులుగా రాజు ఎవరిని నియమించుకోవాలి ?

4. బాలచంద్రుని చూసి నలగామరాజు సైనికులు భయపడిన విధానాన్ని రాయండి.

5. మీ పాఠ్యభాగమాధారంగా రావణుడి వైభవాన్ని గురించి వివరించండి ?

6. రావణునికి సీత చేసిన హితబోధను రాయండి ?

**5. ఈ క్రింది వ్యాస ప్రశ్నలలో మూడింటికి సమాధానాలు రాయండి . 3x8=24**

a). నారదుడు ధర్మరాజుకి చెప్పిన రాజనీతిని వివరించండి

b). ధౌమ్యధర్మోపదేశ పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

c). దక్షయజ్ఞ పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

d). బాలచంద్రుని శౌర్యాన్ని కవి చిత్రించిన విధానం.

e). సీతారావణ సంవాదాన్ని విశదీకరించండి?

**6. a). క్రింది సంధిగత రూపాలను నాల్గింటిని విడదీసి,వ్యాకరణ కార్యాలు తెల్పండి. 4x1=4**

i). కూరగాయలు ii). లతాంగి iii). అత్యుగ్రము

iv). దనుజేశ్వరుడు v). పేడ్కసేయు vi). వివిధాస్త్రములు

**b). నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, అవి ఏ సమాసాలో గుర్తించండి. 4x1=4**

i). దానవకోటి ii). శాంత వచనములు iii). పుణ్యాత్ములు

iv). రాజ గృహము v). విద్యాజ్వాల vi). చంద్రముఖి

**c). ఈ క్రింది పద్యంలో గల అలంకారాన్ని గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**1x4=4**

i). జడలు ధరియించి తపసుల చందమునను
దమ్ముడును దాను ఘోర దురమ్ములందు
కూరగాయలు కూడుగా గుడుచునట్టి
రాముడేరీతి లంకకు రాగలందు?

ii). రాజునకు విజయమూలము
రాజిత మంత్రంబు సుస్థిరంబుగ దానిన్
రాజాన్వయ! రక్షింతే ధ
రాజనులకు గర్ణ గోచరము గాకుండన్ .

**d). ఈ క్రింది పద్యపాదాలలో ఒకదానికి గణవిభజన చేసి యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెల్పండి 1x4=4**

i). గడుకొని చేయకుమ్డునే జననుత గర్వము దుర్వ్యామోహమున్

ii). ఎత్తితి శంకరాచాలమహీనబలంబున బంతిలాగునన్